విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00

# ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్ష




ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆదివారం మొదటి రోజు గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేశారు.హాల్? టికెట్లు, అభ్యర్థులను తనిఖీ చేసిన అనంతరం సెంటర్లలోకి అనుమతించారు. ఒక నిమిషం నిబంధన కారణంగా పలువురు అభ్యర్థులు పరీక్ష రాయలేకపోయారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. సెంటర్లను కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులు తనిఖీ చేసి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.వనపర్తి జిల్లాలో 8,569 మంది అభ్యర్థులకు గాను.. పేపర్-1కు 4,408 మంది హాజరవగా, పేపర్-2కు 4,381 మంది హాజరయ్యారు. వనపర్తిలోని పలు కేంద్రాల్లో ఒక్క నిమిషం నిబంధన కారణంగా 10 మంది అభ్యర్థులు పరీక్ష రాయకుండా వెనుదిరిగారు. నారాయణపేట జిల్లాలో 3,994 మందికి గాను.. పేపర్-1కు 2,052 మంది, పేపర్-2కు 2,046 మంది హాజరయ్యారు. నాగర్?కర్నూల్? జిల్లాలోని 32 పరీక్ష కేంద్రాల్లో 9,731 మంది అభ్యర్థులకు గాను.. పేపర్-1కు 4,772 మంది, పేపర్-2కు 4,755 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలో నిమిషం నిబంధన కారణంగా 19 మంది అభ్యర్థులను అధికారులు పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. మహబూబ్?నగర్? జిల్లాలో 54 సెంటర్లను ఏర్పాటు చేశారు. 20,584 క్యాండిడేట్లకు గాను.. పేపర్-1కు 10,380, పేపర్-2కు 10,314 మంది అటెండ్? అయ్యారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 8,722 మంది అభ్యర్థులకు గాను.. పేపర్-1కు 49.28 శాతం, పేపర్-2కు 49.04 శాతం అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

# ఎల్బీ నగర్‌లో భారీ డ్రగ్ ముఠా గుట్టు రట్టు

## కోటి 25 లక్షల పాపిస్ట్రాప్ సీజ్




రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీ నగర్?లో ఎస్వోటీ పోలీసులు భారీ డ్రగ్ రాకెట్?ను ఛేదించారు. సోమవారం తెల్లవారుజామున మధ్యప్రదేశ్ నుండి హైదరాబాద్?కు మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్న అంతరాష్ట్ర ముఠాను మీర్‌పేట్ పోలీసులతో కలిసి ఎల్బీనగర్ జోన్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. 53.5 కేజీల నార్కోటిక్ పాపిస్ట్రాప్ డ్రగ్?ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సీజ్ చేసిన డ్రగ్ విలువ 1 కోటి 25 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం (డిసెంబర్ 16) ఉదయం 11:30 గంటలకు ఎల్బీనగర్ క్యాంప్ ఆఫీసులో రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాకు వెల్లడించనున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులను ఆదేశించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో డ్రగ్స్ అన్న మాటే వినబడకూడదని.. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్? గా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. సీఎం ఆదేశాలకు మేరకు రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, స్మగ్లింగ్?పై పోలీసులు సీరియస్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ స్మగ్లర్ల భరతం పడుతున్నారు. ఇందులో భాగంగానే సోమవారం ఎల్బీ నగర్?లో సోదాలు చేస్తుండగా.. భారీ రాకెట్ ముఠా పట్టుబడింది.

# అక్రమ కనెక్షన్లు ఉంటే ఇక క్రిమినల్ కేసులు




గ్రేటర్ పరిధిలో అక్రమ కనెక్షన్లపై వాటర్ బోర్డు కొరఢా ఝులిపించనున్నది.ఇల్లీగల్ నల్లా, సీవరేజీ కనెక్షన్లుంటే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భావిస్తున్నది. హెూటల్స్, హాస్పిటల్స్, బేకరీలు, మాల్స్‌లో సగానికి సగం రూల్స్ పాటించడం లేదని, నల్లా, సీవరేజీ కనెక్షన్ల విషయంలో కమర్షియల్ యాక్టివిటీస్ చేస్తూ డొమెస్టిక్ కనెక్షన్ల ఫీజులు కడుతున్నారని గుర్తించారు.వీరు అప్ గ్రేడ్ చేసుకోకపోతే అక్రమ కనెక్షన్లుగా పరిగణించి క్రిమినల్?కేసులు నమోదు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇటీవల మెహదీపట్నంలోని కింగ్స్ హెూటల్‌లో తనిఖీలు చేయగా అక్రమ సీవరేజీ కనెక్షన్?ఉన్నట్టు గుర్తించి కట్ చేశారు. క్రిమినల్ కేసు పెట్టాలని భావించగా, భారీ జరిమాన కట్టడంతో వదిలిపెట్టారు. ఇలా సిటీలో చాలామంది కమర్షియల్ యాక్టివిటీస్ చేస్తూ అక్రమ సీవరేజీ కనెక్షన్లు వినియోగిస్తున్నట్టు గుర్తించారు. ఇక అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో ఆఫీసర్లు అక్రమ నల్లా, సీవరేజీ కనెక్షన్లను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.గ్రేటర్ పరిధిలో13.80 లక్షల వాటర్ కనెక్షన్లున్నాయి. వీటిలో రికార్డుల ప్రకారం 50 నుంచి 60 వేల కమర్షియల్ కనెక్షన్లున్నాయి. వాస్తవానికి మరో 50 వేల వరకు ఇల్లీగల్ కమర్షియల్ కనెక్షన్లు ఉంటాయని భావిస్తున్నారు. హాస్పిటల్స్ మాల్స్, బేకరీలు, హెూటల్స్‌ఫంక్షన్ హాల్స్, క్లబ్బులు తప్పని సరిగా కమర్షియల్ కనెక్షన్లు కలిగి ఉండాలి. సీవరేజీ కనెక్షన్లు కూడా కమర్షియల్ కేటగిరీలోనే ఉండాలి.కానీ చాలా వరకు డొమెస్టిక్? కేటగిరీలోనే ఉన్నాయి. దీని వల్ల సీవరేజీ లైన్లపై ఒత్తిడి పెరిగి ఓవర్?ఫ్లో అవుతోంది. అంతే కాకుండా రికార్డుల్లో డొమెస్టిక్ సైజు ఉండి, వాస్తవంగా కమర్షియల్ కనెక్షన్ ఉన్నవి కూడా లక్షకు పైగానే ఉండే అవకాశం ఉందంటున్నారు.

# తెలంగాణలో రైతులకు మరో కొత్త స్కీం

## డిసెంబర్ 28న అకౌంట్లోకి రూ. 6 వేలు




ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఏటా రెండు విడతల్లో రూ. 12 వేల ఆర్థిక సాయం అందజేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. మొదటి విడత డబ్బులను ఈ నెల 28వ తేదీన రిలీజ్ చేస్తామని ప్రకటించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏర్పాటైన రోజు (డిసెంబర్ 28) సందర్భంగా రైతు కూలీలకు మొదటి విడతగా రూ. 6 వేలను అందజేస్తామన్నారు. అలాగే రైతన్నలకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించేందుకూ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా సంక్రాంతి పండుగకు రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం చేస్తోందని ఫైర్ అయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు రాష్ట్రాన్ని పాలించి రూ. 7,11,911 కోట్ల అప్పులను మిగిల్చిందని భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన11 నెలల కాలంలో రూ. 54 వేల కోట్ల అప్పులు చేశామని.. ఇందులో రూ. 66 వేల కోట్లను గత అప్పులకు వడ్డీలు, కిస్తీలుగా కట్టామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. అయినా అప్పులపై బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, కేటీఆర్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అప్పులపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# కిల్లర్ లేడీ...

## క్రైమ్ సినిమా రేంజ్‌లో అన్నదమ్ముల హత్య



పల్నాడు జిల్లాలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఓ యువతి కిరాతకం పోలీసులనే నివ్వెరపోయేలా చేసింది. కుటుంబ ఆస్తితో పాటు తండ్రి పెన్షన్‌కు అడ్డు తగులుతున్నారనే అక్కసుతో ఓ యువతి తన అన్న, తమ్ముడిని ప్లాన్ ప్రకారం హత్య చేసింది.అనంతరం, శవాలను కూడా మాయం చేసింది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.వివరాల ప్రకారం..'పల్నాడు జిల్లాలోని నకరికల్లు యానాది కాలనీకి చెందిన పౌలు రాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. నకరికల్లు గిరిజన సంక్షేమ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలోనే ఆయన పక్షవాతంతో కొద్ది నెలల క్రితమే చనిపోయారు. పౌలు రాజు భార్య కొన్నేళ్ల క్రితం చనిపోయారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.పౌలురాజు పెద్ద కుమారుడు గోపీకృష్ణ, బొల్లాపల్లి మండలు, బండ్లమోటు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసేవారు. రెండో సంతానమైన కుమార్తె కృష్ణవేణి పెళ్లైన తర్వాత కుటుంబ కలహాలతో భర్తను వదిలి పుట్టింట్లో ఉంటోంది.ఈ క్రమంలో తండ్రి చనిపోయిన తర్వాత అతని ఆస్తికోసం ముగ్గురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఆస్తితో పాటు ఆర్థిక ప్రయోజనాల కోసం ముగ్గురు సంతానం ఘర్షణ పడుతున్నారు. అనారోగ్యంతో ఉన్న తండ్రిని తానే చూసుకున్నందున తండ్రి డబ్బు మొత్తం తనకే దక్కాలని కుమార్తె గొడవ పడుతోంది.అయితే, ఆస్తిని తన సోదరికి ఇచ్చేందుకు అన్నదమ్ములిద్దరూ అంగీకరించలేదు.అతడితో సాయంతో వారిని హత మార్చినట్టు తెలుస్తోంది. ఇక, కానిస్టేబుల్ గోపీకృష్ణ బండ్లమోటు పీఎస్‌కు విధులకు హాజరు కాకపోవడంతో వారి హత్య వ్యవహారం బయటకు వచ్చింది. వారి మృతదేహాలను ఏం చేసిందనేది తెలియాల్సి ఉంది పోలీసులు.కృష్ణవేణిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**–ఘనంగా శ్రేష్ట పుట్టినరోజు వేడుకలు..**

**గజ్వేల్ డిసెంబర్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ సోమవారం 4 వ సంవత్సరం 169వ రోజుకు చేరుకుంది,ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ సుధాకర్ ప్రతిభ దంపతుల మనుమరాలు శ్రేష్ట పుట్టినరోజు వేడుకలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్ క్లబ్ సభ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు నిర్వహించే అల్పాహారం కార్యక్రమంలో, అమెరికాలో ఉంటున్న ప్రేమ్ సాగర్ నిహారిక కూతురు శ్రేష్ట పుట్టినరోజు సందర్భంగా లయన్ డాక్టర్ సుధాకర్ ప్రతిభ దంపతుల ఆధ్వర్యంలో అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్ అందజేయడం జరిగిందని, లయన్ డాక్టర్ సుధాకర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి హాస్పిటల్ కి వచ్చే వారికి గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు ఉదయం ఒక గంట పాటు ఉచిత డయాబెటిక్ నిర్వహిస్తూ, సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని వారిని అభినందించారు, డాక్టర్ సుధాకర్ మనుమరాలు శ్రేష్టకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్,లయన్ దొంతుల సత్యనారాయణ, కాసం రాము తదితరులు పాల్గొన్నారు.

# దామేర గ్రామంలో బిజెపి బూత్ కమిటీలు ఏర్పాటు



**ఎల్కతుర్తి డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్**

ఈరోజు ఎల్కతుర్తి మండలంలోని దామేర గ్రామంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో బూత్ కమిటీలు వేయడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట పార్టీ పిలుపు మేరకు సంస్తగత ఎన్నికల్లో భాగంగా గ్రామాలలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లెపాటి మధుకర్, మండల ఉపాధ్యక్షుడు ఆంబిరు శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శులు సుకినే సుధాకర్ రావు, కొమ్మిడి లచ్చిరెడ్డి, మండల యువమొర్చ అధ్యక్షుడు మాంతుర్తి శ్రీకాంత్, %బాదీజ% మోర్చ మండల అధ్యక్షుడు అవుల రాజు, దామేర గ్రామ ఎన్నికల ఇంచార్జీ వంగ రవి, మంతుర్థి సమ్మయ్య, శ్యాం సింగ్, రగొత్తం రెడ్డి, రాజయ్య, దయాకర్, సుధాకర్, తిరుపతి, ఐలయ్య, అన్నయ్య, సంగ రమేష్, ఇంకా తదితరులు పాల్గొన్నారు.


# పేద ప్రజలకు వైద్యం చేరువయ్యేలా ఆధునిక వసతులు కల్పించండి



**–ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..**

**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 16 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రివర్యులు దామోదర రాజ నరసింహా ని కలిసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని మరిన్ని సదుపాయాలతో,పేద ప్రజలకు వైద్యం చేరువయ్యేలా ఆధునిక వసతులతో అదనంగా ఆపరేషన్ థియేటర్ 5 పడకల డయాలసిస్ యూనిట్,ట్రౌమ కేర్ యూనిట్,సి.టి.స్కాన్ సదుపాయాలు, డయాగ్నొస్టిక్ ల్యాబ్, బ్లడ్ బ్యాంక్, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చికిత్స చేసేందుకు అదనంగా మరో భవన సముదాయం నిర్మించాలని,ఒక బోరేవెల్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్లో లిఫ్టు తరచూ రిపేర్ అవుతుందని దానికి సరైన మేంటెనెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని,పేషంట్ల అటెండర్ల కొరకు బాత్రూంలునిర్మించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన మంత్రి అభ్యర్థనను పరిశీలించి సంబంధిత అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

# శ్రీ మల్లిఖార్జున డిజిటల్ సర్వీసెస్ ను ప్రారంభించిన ఎమ్మార్వో



**ఇల్లంతకుంట డిసెంబర్: 16 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రజాపక్షం రిపోర్టర్ వడ్డిక అనిల్ రెడ్డి యొక్క శ్రీ మల్లిఖార్జున డిజిటల్ సర్వీసెస్ షాప్,ని ప్రారంభించిన ఎమ్మార్వో ఎండి ఫారూఖ్,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకట్,ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,అంతగిరి వినయ్,గుర్రాల మోహన్,పైడి రాజు,న్యాలం చందు,కృష్ణకాంత్,గిర్దావర్ షఫీయుద్దీన్,విఆర్ఓ సింగారెడ్డి,జమాల్,తదితరులు పాల్గొన్నారు.

# కాసాని లక్ష్మీ నగర్ కు మౌలిక సమస్యలు పరిష్కరించాలని సుజాతనగర్ ఎండిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16( మన వార్త ప్రతినిధి)**

సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ కాసాని లక్ష్మి నగర్ కి ఇంటి పట్టాలిచ్చి సంవత్సరం గా వస్తున్న ఇంతవరకు ఇంటి నెంబర్లు ఇవ్వలేదని తక్షణమే ఇంటి నెంబర్లు కరెంటు సౌకర్యం మంచినీటి సౌకర్యం సిసి రోడ్లు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఈరోజు కాసాని లక్ష్మి నగర్ వాసులందరూ కలిసి సుజాతనగర్ ఎండిఓ భారతి గారికి వినత పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతిరావు.గండమాల భాస్కర్ రావు.బచ్చలికూర శ్రీనివాస్.భూక్యా శంకర్.బాణోత్ వీరు. మురిపుటి నాగయ్య. శారద. బంగారి ప్రవీణ్.లక్ష్మి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# బట్టిగూడెంలో ట్రైబల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**(బూర్గంపాడు /మనవార్త, 16 డిసెంబర్, 24)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని బట్టిగూడెం గ్రామంలో ట్రైబల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్రిస్టమస్ ప్రాముఖ్యతను,ప్రజల పట్లయేసుక్రీస్తుకు ఉన్న ప్రేమను పాస్టర్. శామ్యూల్ శ్రీను బోధించారు. బోధన అనంతరం ఆ గ్రామప్రజలకు దుప్పట్లను, పిల్లలకు మిఠాయిలను మరియు క్రిస్మస్ కేకులను పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రైబల్ పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ తాటి డానియల్, సెక్రెటరీ తాటి మహేష్ , ట్రెజరర్ మెండి భాస్కర్, జాయింట్ సెక్రెటరీ చర్ప రాజారత్నం, కమిటీ సభ్యులు పాస్టర్.జి. నవీన్ బాబు, జీవన్ బాబు, తాటి మోడీ, పైదా పౌలు, కుంజా రాంబాబు, తిమోతి, బద్రు, సన్న , పాయం అబ్రహం, చర్ప యెహోషువలు పాల్గొని గ్రామ ప్రజలకు క్రిస్మస్ పండుగ యొక్క గొప్పతనం, దేవుడు చేయు గొప్పకార్యాములను వివరించారు.

# వివిధ కాలనీలలో పాదయాత్ర కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్..



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ లోని సాయి సూర్య కాలనీ,లక్ష్మీ నగర్ ఫేస్ టు కాలనీ ఈ 2 కొత్త కాలనీలు 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ డివిజన్లో పూర్తి ఆక్యుపెన్సీతో రాబోతున్నందున రోడ్లు మరియు డ్రైనేజీ లైన్లకు సంబంధించి నివాసితుల సంక్షేమ సంఘం మేరకు పాదయాత్ర తనిఖీ. అధికారులు మహేష్ డీఈ, ఇంజినీరింగ్ సిబ్బంది హాజరై అన్ని సమస్యలను పరిశీలించారు.ఆర్డబ్ల్యూఏ అధ్యక్షులు సురేందర్రెడ్డి,నర్సింగరావు, ఫణీంద్ర పాల్గొన్నారు.విజయ్ భాస్కర్,శ్రీనివాస్ రెడ్డి,కిరణ్, మనోజ్, వెంకటేష్,నాసర్, శ్రీధర్,సందీప్ రెడ్డి, జనధన్ వీపీ తదితరులు.కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, నవీన్,మదన్ గౌడ్,వెంకటేష్ గౌడ్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా టి జి పి ఏ జిల్లా నాయకుల ప్రక్షాళన..




**కరీంనగర్, డిసెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో దార మధు రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ అధ్యక్షతన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటిల పునర్విభజన చేసి పని తీరు హాజరు పట్టికను సోమవారం క్రమ బద్ధీకరణ చేస్తూ పునర్నిర్మాణం చేశారు.కమిటి పరిశీలకులుగా గుడిసె పవన్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరైనారు. అంబాల ప్రభాకర్ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటిలను దార మధు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇంచార్జీ రద్దు చేయడం జరిగినది. తిరిగి నిర్మాణం కోసం జిల్లాల వారిగా కరీంనగర్ తడగొండ శంకర్, పెద్దపల్లి సిలుముల సంజీవ్, జగిత్యాల గంజాయిలా గంగాధర్, రాజన్న సిరిసిల్ల వేముల లక్ష్మీరాజం లను జిల్లా కమిటి ల నిర్మాణం ఇంచార్జీలుగా నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



**–ప్రజలు ఆందోళన చెందకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి..**

**–జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..**

**ములుగు డిసెంబర్ 16 మనవార్త**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం,సర్వే నిర్వహణపై అదనపు కలెక్టర్లు, ఆర్ డి ఓ, ఎం పి డి ఓ, ఎంపి ఓ లతో టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు.ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 90863 దరఖాస్తులు వచ్చాయని,ఇప్పటి వరకు 10594 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇల్లు సర్వే చెయడం జరుగుతుందనీ,ప్రజలు ఆందోళన చెందవద్దనీ, ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలనీ,ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను,ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.

# గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



**–ఆదివాసులు సాగు చేస్తున్న భూమికి హక్కు కల్పించాలి జి ఎన్ పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ...**

**–పోలీస్ అధికారులు సిఆర్పిసి 145 సెక్షన్ ఎత్తివేయాలి...**

**వెంకటాపురం 16 మనవార్త**

కొమరం భీమ్ కాలనీ ఆదివాసుల భూ పోరాటానికి నేడు వెంకటాపురం మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిహార దీక్షలకు శ్రీకారం చుట్టింది కొమరం భీం కాలనీ ఆదివాసి సాగు చేస్తున్న భూమిపై సి అర్ పి145 సెక్షన్ పెట్టి ఆదివాసి కుటుంబాలను చిన్నాభిన్న చేస్తున్నారని,ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆరోపించారు.వెంకటాపురం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీం కాలనీ ఆదివాసుల పక్షాన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది.ఆ యొక్క భూమిలో దిమ్మలు ఏర్పాటు చేసినారని తెలిపారు,మండలంలో కొంతమంది వలస గిరిజనేతరులు జీర్ణించుకోలేని పరిస్థితుల్లో అధికారులను ఒత్తిడికి గురిచేస్తూ ఆ యొక్క భూమిలో పంట వేసిన ఆదివాసీలు ఆ భూమి లోకి వెళ్లకుండా సి ఆర్ పి సి సెక్షన్ 145 విధించి ఆదివాసులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్లడించారు.ఏజెన్సీలో అధికారులు ఆదివాసుల హక్కుల కోసం మరియు ఆదివాసుల సంక్షేమం కోసం పనిచేయాలని అన్నారు.అధికారులు రాజకీయ పార్టీల నాయకుల మాటలు వింటున్నారని, ఆదివాసి సమస్యలను గాలికి వదిలేస్తున్నారని,ఏజెన్సీ చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా అధికార యంత్రాంగం నడుచుకుంటుందని ఆయన ధ్వజమెత్తారు.అలాంటి అధికారులు ఏజెన్సీలో పని చేయకుండా వెళ్లిపోవాలని, అలాగే వాడగూడెం (జీ) సర్వేనెంబర్ 27 భూమిపై మరియు వ్యక్తులపై పెట్టిన 145 సెక్షన్ వెంటనే తొలగించి,సాగు చేస్తున్న కొమరం భీమ్ కాలనీ వాసులకు భూమిపై హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్,ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,పూనెం మునేశ్వరావు, కొమరం భీం కాలనీ వాసులు తాటి లక్ష్మణ్,ఉమేష్,శ్యామల మగ్గయ్య,రమేష్,బిమ్మయ్య,సుశీల, శాంత,సీత తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ



**డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి**

ఒంగోలు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సహకారంతో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ ఆధ్వర్యంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఈరోజు ఎమ్మెల్సీ కార్యాలయంలో వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన .సయ్యద్ జహంగీర్ కు (57000)2.ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన జుంటుపల్లి పార్వతమ్మకు (19500) చెక్కులను పంపిణీచేయడంజరిగింది.కార్యకర్తలకు అండగా నిలుస్తు ఆపద వస్తే నేనున్నానంటూ దగ్గరుండి వెన్నంటే ఉంటూ పని చేస్తున్నటువంటి బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న వంగూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.

## పాలసీదారుల సేవలో ముందున్న ఎస్బిఐ లైఫ్..



**-హుజురాబాద్ డివిజన్ టాప్ లైఫ్ మిత్ర ఆర్ డి క్లబ్ మెంబర్ కొత్తగట్టు శ్రీనివాస్ కి ఘన సన్మానం.**

**- తెలంగాణ రీజనల్ మేనేజర్ వంశీధర్ రెడ్డి...**

**హుజురాబాద్,డిసెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**

ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేస్తున్న వారికి సేవలు అందించడంలో మిగతా కంపెనీల కన్నా ఎస్బిఐ లైఫ్ ముందుందని తెలంగాణ రాష్ట్రంలోనే హుజురాబాద్ ఎస్బిఐ లైఫ్ బ్రాంచ్ సుమారు నాలుగు కోట్ల వ్యాపారం చేసి ముందుందని తెలంగాణ రీజినల్ మేనేజర్ పి వంశీధర్ రెడ్డి అన్నారు, సోమవారం హుజురాబాద్ పట్టణంలోని జీవిత భీమా (ఎస్బిఐ లైఫ్) కార్యాలయంలో డివిజన్ టాప్ లైఫ్ మిత్ర మరియు వియత్నం ఫారిన్ ట్రిప్ అర్హత సాధించిన కొత్తగట్టు శ్రీనివాస్ ను ఘన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు శ్రీనివాస్ సుమారు 100 పాలసీలతో 50 లక్షల రూపాయల ప్రీమియం చేయడం రికార్డు అని అన్నారు, ఎస్బిఐ లైఫ్ పాలసీదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలసీలు రూపొందిస్తుందని అందువల్ల ప్రజల్లో ఎస్బిఐ లైఫ్ పై నమ్మకం పెరిగిందని అన్నారు. పాలసీదారులకు సేవలు అందించడంలో హుజురాబాద్ బ్రాంచ్ ముందంజలో ఉందని అన్నారు ప్రజలు భీమా కోసం, ఇన్కమ్ టాక్స్ కోసం, భవిష్యత్తు అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం,ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేయాలని ఆయన కోరారు. అత్యధిక పాలసీలు చేసిన కొత్తగట్టు శ్రీనివాసును వారి ఇంటికి విచ్చేసి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే హుజురాబాద్ బ్రాంచ్ పురోగతి సాధిస్తున్నందుకు బ్యాంకు అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు.కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఈ రవీందర్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ జి సుధాకర్, టెరిటరీ మేనేజర్ శ్రీరామోజు నాగేశ్వర్, మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి లకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీని వెంటనే అమలు చేయాలి




**-వాసు వడ్లూరి...**

**హుజురాబాద్,డిసెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**

బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని 42 శాతం రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో హుజురాబాద్ అంబేద్కర్ వేదికగా సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ సి కు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, సంధేల వెంకన్న, న్యాయవాది ముక్కెర రాజు, చిందం సునీత, తేజశ్రీ, అశ్విని, హుజురాబాద్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సొల్లు బాబు, బీ ఎస్ పి నియోజకవర్గ నాయకులు మొగిలయ్య, రాం రాజేశ్వర్ తదితర పార్టీల నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాలువలు ఇలా...నీరు పారేదెలా...



**శంకరపట్నం:డిసెంబర్ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

రబీ పంటకు సాగునీరు సరఫరా చేసే ప్రధాన,పిల్ల కాల్వలు పిచ్చి మొక్కలతో నిండడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈనెల చివరివారంలో దిగువ ఆయకట్టుకు సాగునీటి విడుదలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని వాటర్ ప్లాంట్ పక్కన డిబిఎం 6ఎల్ ఉప కాల్వలో పిచ్చి చెట్లు, ముళ్ళ పొదలతో అధ్వానంగా తయారైంది. అధికారులు కేవలం నీరు వదిలినప్పుడే పర్యవేక్షించడం తర్వాత పట్టించుకోకపోవడంతో కాల్వల పరిస్థితి అద్వానంగా తయారైంది. మొదటి గ్రామాలకు సాగునీరు అందించినా చివరి గ్రామాలకు నీరు అందే పరిస్థితి లేదు. నీటి విడుదలకు ముందే అధికారులు స్పందించి కాల్వల్లో పిచ్చి చెట్లు పూడిక తొలగించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## చెరువు మట్టి కోసం గ్రామసభ

**శంకరపట్నం:డిసెంబర్ 16 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామపంచాయతీలో సోమవారం చెరువు మట్టి అనుమతి కోసం గ్రామ సభ నిర్వహించారు. కేశవపట్నం పెద్ద చెరువులో ఇటుక బట్టి కోసం చెరువు మట్టి అనుమతిని కోరుతూ వ్యాపారి కేశవపట్నం గ్రామ పంచాయతీకి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.చెరువు మట్టి తీసేందుకు గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర




**ములుగు డిసెంబర్ 16 మనవార్త**

ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ అధ్యక్షతన ఈరోజు ప్రజారాగ్ జోల్ యాత్ర ములుగు జిల్లాకు చేరుకున్న సందర్భంగా మల్లంపల్లిలో ఆహ్వానం పలికిన సేవాలాల్ సేన విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నగర్,అలాగే సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య జంపన్న.ఈ కార్య క్రమానికి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే ములుగు జిల్లాలో నిర్వహించనున్నారు. ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గుడాలను పంచాయతీలుగా సాధించుకోవడం,జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం,అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు.గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువులకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు.దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి,ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. జీవో నెంబర్ 3ను పునర్దించి చట్టబద్ధత కల్పించాలి 100 శాతం అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించలని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగా రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్ సేవాలాల్ సేన,రైతు విభాగ అధ్యక్షుడు బద్రునాయక్,భద్రాద్రి కొత్తగూడెం రవి నాయక్, ములుగు జిల్లా కమిటీ అజ్మీరా రతన్ సింగ్,ప్రధాన కార్యదర్శి దేటావత్ పవన్ కుమార్, విద్యార్థి విభాగ ములుగు జిల్లా అధ్యక్షులు ములుగు జిల్లా బంజారా నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేదల బియ్యం పక్కదారి పట్టిస్తున్న డీలర్లు




**డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి**

పట్టించుకోనిఅధికారులుఅక్రమ రేషన్ దందాను ఆపేదెవరు.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు పూవులు ఆరు కాయలుగా జోరుగా సాగుతుంది. దీనికి తోడు అధికారులకు సమాచారం ఇస్తే అటువైపు కన్నెత్తి చూడడం లేదని అప్పుడు వస్తాం ఇప్పుడు వస్తాం అంటూ కాలక్షేపం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా నేరుగా రేషన్ షాప్ డీలర్లు బహిరంగంగానే కొనుగోలు చేస్తున్నారు. రేషన్ బియ్యం అమ్మకాల దందా విపరీతంగా పెరగడంతో పోటాపోటీగా కొనుగోలు చేస్తున్నారు.నేరుగా వ్యాపారులు ఊరూరా తిరుగుతూ పెద్ద మొత్తంలో 15 నుండి 20 రూపాయలకురేషన్ బియ్యంతీసుకొనిఆటోలలో.ట్రాక్టర్లలో. డీసీఎంలలో నింపి మిల్లులకు ఎక్కువరేటుకుఅమ్ముకుంటున్నారు. రేషన్ డీలర్లు కూడా 20 నుండి 25 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా ఒక దగ్గర భద్రంగా ఉంచి నేరుగా రైస్ మిల్లలకు తరలిస్తూ అమ్ముకుంటున్నారు ఇంకా రైస్ మిల్లర్లు రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి ప్లాస్టిక్ సంచుల్లో రకరకాల పేర్లతో వాటిని ఎక్కువ ధరకు ఇతర షాపులకు ఎగుమతులు చేస్తూ కాసులు కురిపించుకుంటున్నారు.కొంతమంది డీలర్లు ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్ బియ్యాన్ని ముందుగానే ప్రజలతో ఒక ధరకు కుదుర్చుకొని గోనసంచిల నుంచి ప్లాస్టిక్ బస్తాలోకి 25 కిలోల చొప్పున వేరు చేస్తున్నారు.పెద్ద ఎత్తున కల్వకుర్తి నియోజకవర్గం లో అడ్డు అదుపు లేకుండా డీలర్లు వ్యాపారులు అర్ధరాత్రి వేళల్లో ఎన్ని నిబంధనలు ఉన్నప్పటికీ అక్రమ రేషన్ బియ్యం దందా భారీ స్థాయిలో జరుగుతుంది. పోలీస్ అధికారులు ఎస్ఓటి అధికారులు ఉన్న కూడా ఈ దొంగ రేషన్ బియ్యం రవాణాన్ని అరికట్టి రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అట్టివారికి కఠిన శిక్షలు విధించాలని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## స్నేహితుల మధ్య ఘర్షణ సందీప్ సెంథిల్ అనే వ్యక్తి దారుణ హత్య..



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 16 మన వార్త జిల్లా ప్రతినిధి** అంతోని : మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ పరిధి ఇంద్రానగర్ లో గంజాయి మత్తుకు బానిస అయిన స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ ఒకరి ప్రాణాలను బలిగొన్న ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇంద్రానగర్ నివాసం ఉంటున్న సందీప్ సెంథిల్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురి అయ్యాడు. నిన్న రాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడి అతని స్నేహితులు కత్తిలతో విచక్షణ రహితంగా దాడి పాల్పడ్డారు.కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.సందీప్ సెంథిల్ చికిత్స పొందుతూ మృతి చెందాడు అని కుటుంబ సభ్యులు తెలిపారు. అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ మాట్లాడుతూ ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నామనిఅన్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ తెలిపారు.

## పోచారం మున్సిపాలిటీ యనంపేటలో అక్రమంగా మట్టి తవ్వకాలు



**- అక్రమంగా మట్టి తవ్వకాలు చేవడుతూ జేబులు నింపుకుంటున్న దళారులు...**

**- ఇదంతా తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్న రెవెన్యూ అధికారులు...**

**తెలంగాణస్టేట్ఇన్చార్జి, భాస్కర్ చారి,డిసెంబర్16, మనవార్త.**

మేడ్చల్ జిల్లాలోని ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీలోని ఎనంపేటలో సర్వే నంబర్ 90 లో సెల్లార్ తవ్వుతూ వందలాది టిప్పర్లలో మట్టిని తరలిస్తూ బయట అమ్ముకుంటున్న కూడా ఏమాత్రం పట్టించుకోని రెవెన్యూ అధికారులు. ఇట్టి సెల్లార్ విషయంలో కొందరు స్థానిక ప్రజాప్రతినిధులే స్వయంగా తాసిల్దార్ కి, మున్సిపల్ సంబంధిత అధికారులకు, ఫిర్యాదు చేసినా కూడా అధికారులు చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదు అంటే అధికారులు కూడా వారితో కుమ్మక్కై లక్షల్లో ముడుపులు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్న స్థానికులు. ఇప్పటికైనా స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఈ సెల్లార్పై మట్టి మాఫియా పై చర్యలు తీసుకోకపోతే మైనింగ్ డిపార్ట్మెంట్ కి అలాగే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్న స్థానిక ప్రజలు.

## 7150 పలికిన పత్తి ధర..

**జమ్మికుంట, డిసెంబర్ ( మన వార్త):**


జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో సోమవారం పత్తి ధర 7150 పలికింది.మార్కెట్ యార్డుకు 28 వాహనాలలో 254 క్వింటాల పత్తిని రైతులు అమ్మకానికి తెచ్చారు.గరిష్ట ధర 7150,మోడల్ ధర 7100, కనిష్ట ధర 6700 పలికింది. పది మంది రైతులు బస్తాలలో 18 క్వింటాల పత్తిని అమ్మడానికి తెచ్చారు. గరిష్ఠ ధర 6600, మోడల్ ధర 6500, కనిష్ఠ ధర 6300 లకు ప్రైవేట్ వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను మార్కెట్ కార్యదర్శి మల్లేశం పర్యవేక్షించారు. తేమ లేకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.

## గుర్తుతెలియని స్కూటీ దగ్ధం...




**వీణవంక, డిసెంబర్ 16, (మన వార్త విలేకరి) :**
వీణవంక మండలంలోని వల్బాపూర్ బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీకి నిప్పు పెట్టాంతో పూర్తిగా దగ్ధమైంది ఆ స్కూటీ ఎవరిది అనేది కూడా మిస్టరీగా మారింది. సంఘటన స్థలానికి చేరుకున్న వీణవంక ఎస్సై తోట తిరుపతి జరిగిన ఘటనపై వివరాలు సేకరించి ఆరా తీస్తున్నారు. ఏదిఎమైనప్పటికి అర్ధరాత్రి స్కూటీకి నిప్పు పెట్టడం, అది పూర్తిగా దగ్ధం కావడం పట్ల మండలంలో చర్చనీయాంశంగా మారింది. స్కూటీ %ూ 03 జ్గ% 9913 నెంబర్ గల స్కూటీ ఎవరిది అనేది తెలిస్తే, జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంటుందని ఎస్సై తిరుపతి తెలిపారు.

## ఇల్లంతకుంట మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గుంటి మహేష్



**ఇల్లంతకుంట డిసెంబర్: 16 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**
ఇల్లంతకుంట మండలం పోత్తూరు గ్రామానికి చెందిన గుంటి మహేష్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుని,గా ఏకగ్రీవంగా ఎంపికైనట్లు.రాజన్న సిరిసిల్లా జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మ్యాకల పర్శరాములు అధ్యర్యంలో మండల అధ్యక్షునిగా గుంటి మహేష్ కి నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు ఎగుర్ల కర్ణాకర్,రుద్రంగి మండల అధ్యక్షులు మీసాల మల్లేష్ పటేల్,తంగళ్ళపల్లి మండల ఉపాధ్యక్షులు బండి ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,కార్యదర్శులు ఎగుర్ల కనకరాజు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుంటి మహేష్ మాట్లాడుతూ బీసీల హక్కుల పోరాటమే లక్ష్యమని నారాయణ గురు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే వంటి మహనీయులు ఆశయాలే లక్ష్యంగా పెట్టుకొని బీసీలు అభ్యున్నతికై పోరాడుతమన్నారు.ప్రజల్ని చైతన్య పరిచే విధంగా ముందుకు వెళ్తామని రాజకీయ,ఉద్యోగ నియాకాల్లో బీసీలకు జరుగుతున్న రిజర్వేషన్లు అన్యాయాన్ని అరికట్టడమే లక్ష్యమని తెలియజేశారు.

## గేమ్ ఛేంజర్ 'ధోప్' సాంగ్ గురించిన లేటెస్ట్ అప్డేట్



ఉత్సాహాన్ని జోడిస్తూ, మ్యూజిక్ కంపోజర్ థమన్ రాబోయే పాట ధోప్ గురించి అప్‌డేట్‌లతో అభిమానులను ఆటపట్టిస్తున్నాడు. ఇది సంచలనాత్మక ట్రాక్‌గా అభివర్ణిస్తూ థమన్ దాని విడుదలను హైప్ చేస్తూ పలు పోస్ట్‌లను పంచుకున్నాడు. ఈ రోజు లేదా రేపు పాట గురించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. పూర్తి ట్రాక్ శనివారం డిసెంబర్ 21, 2024న విడుదలయ్యే అవకాశం ఉంది అని సమాచారం.ఇంతలో, థియేట్రికల్ ట్రైలర్ చుట్టూ సందడి ఆల్ టైమ్ హైలో ఉంది. రామ్ చరణ్ అభిమానులు దీని విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మరియు ఓవర్సీస్ బుకింగ్‌లు, ముఖ్యంగా యుఎస్ మరియు యుకెలో ఇప్పటికే విపరీతమైన నోట్ లో ప్రారంభమయ్యాయి. అన్ని లొకేషన్లలో బుకింగ్‌లు ప్రారంభమైన తర్వాత అడ్వాన్స్ సేల్స్ విపరీతంగా పెరుగుతాయని భావిస్తున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ పొలిటికల్ డ్రామాలో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రంలో అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర మరియు మరికొంతమంది కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

## రైతుల సహకారంతో సంఘం అభివృద్ధి చేశా...



**–సొసైటీ కి నూతన భవనం నిర్మించాం...**
**–చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి...**

**వీణవంక, డిసెంబర్ 16 (మన వార్త విలేకరి):**
సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరగగా సి ఓ చందుపట్ల ప్రకాష్ రెడ్డి ఎజెండను చదివి వినిపియడం జరిగింది. అనంతరం పలు అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి సహకార సంఘం అభివృద్ధి కొరకు తనకు సహకరించిన రైతుల డైరెక్టర్లకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారంతోనే సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని ఆయన అన్నారు. నర్సింగాపూర్ లో గోదాం నిర్మాణం చేపట్టామని, కోర్కాల్ గ్రామంలో 30 గుంటల భూమి కొనుగోలు చేసి పెట్రోల్ బంకు నిర్మాణం కోసం సుమారు 48 లక్షలు రూపాయల విలువ గల భూమిని కొనుగోలు చేయడం జరిగిందని, నూతన భవనాన్ని నిర్మాణం కొరకు సుమారు 61 లక్ష రూపాయలు తో నిర్మించుకోవడం జరిగిందన్నారు. అతి త్వరలో భవనం ప్రారంభోత్సవం ఉంటుందని ఆయన తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతుండగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు అని చెప్పగానే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు లక్షల రూపాయలకు రైతులకు రుణమాఫీ అయిందని అనగానే. రైతులు ఒక్కసారిగా లేచి రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని ఒక సహకార సంఘం బ్యాంకులోని రైతులు1070 మంది రైతులు ఉండగా, ఇందులో రుణమాఫీ అయిన వారు 495 మంది, రుణమాఫీ కావాల్సినవారు 575 కాగా ఇంకా ఆంధ్ర బ్యాంక్, ఎస్ బి ఐ, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో ఉన్న రైతులకు ఎంతవరకు రుణమాఫీ అయిందని వారు ప్రశ్నించారు. సాహెబ్ హుస్సేన్ రైతులకు రైతు రుణమాఫీ అయిందన్నడం విడ్డూరమన్నారు. రేవంత్ రెడ్డికి, పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపాలని కోరడంతో శోచనీయమని కామిడీ శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించాడు. రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని ఆయన అన్నారు. మండలంలో సుమారుగా 40% రైతులకు రుణమాఫీ అయిందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి అనిల్ కుమార్, ఉపాధ్యక్షురాలు గాజుల మేరీ, డైరెక్టర్లు రాంపల్లి రాములు, మణుగూరు సమ్మిరెడ్డి, లోకిని సతీష్, కట్కూరి మధుసూదన్ రెడ్డి, ఎడవెల్లి రవీందర్, ముదిగంటి శ్యాంసుందర్ రెడ్డి, కొలిపాక తిరుమల్ కుమార్, చెక్క బండి శ్రీనివాస్ రెడ్డి, గెల్లు మల్లయ్య యాదవ్, రైతులు వివిధ పార్టీల నాయకులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నాకు రక్షణ కల్పించండి అధికారులను వేడుకున్న చిటికెన ముసలయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16 (మనవార్త ప్రతినిధి)**
16-12-2024 రోజున పాల్వంచ తహసిల్ పరిధిలోని అసైన్డ్ భూమి ఆర్ సి నెంబర్ ఏ / 3/14/7/82 చిటికెన కనకమ్మ భర్త ముసలయ్య పట్టా కలిగి ఉండి సర్వే నంబర్ 817 లో ఏ 1-26 గుంటల మరియు సర్వే నంబర్ 817/ 1/2 ఏ1-00 భూమిని కలిగి ఉన్నానని తన కూతురు పెళ్లి అవసరాల నిమిత్తం అట్టి భూమిని కోటిపల్లి సాయిబాబా తండ్రి పేరు ఎర్రయ్య నివాసం గాంధీ నగర్ నవభారత్ ఏరియా పాల్వంచ నివాసి కు మూడు లక్షల రూపాయలకు తనకా పెట్టానని ఆ వ్యక్తి నేను అమ్మినట్లుగా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అమ్మడం జరిగిందని నా భూమి మీదకు పోయినప్పుడల్లా నా మీద కు సముద్రాల సైదులు మరియు సముద్రాల రామకృష్ణ నా భూమిని ఎలాగైనా పొందాలని కుట్ర చేస్తూ మధ్యలో కీలుబొమ్మలాగా కోటపల్లి సాయిబాబాను ఉపయోగిస్తూ నా మీద దాడి చేయడం జరుగుతూ ఉండేదని దాన్ని తట్టుకోలేక నేను కోర్టును ఆశ్రయించానని కొన్ని సంవత్సరాల తదుపరి కోర్టు తీర్పు అది భూమి నాదేనని నా భార్య పేరు మీద ఉన్న భూమిని నాకే హక్కు కల్పిస్తూ తీర్పుని ఇవ్వడం జరిగిందని ఈరోజు భూమి మీదకు వచ్చానని కానీ నా ప్రతివాదులు కోటిపల్లి సాయిబాబా మరియు సముద్రాల సైదులు సముద్రాల రామకృష్ణ నా సంగతి చూస్తానని బెదిరిస్తున్నారని నా భూమిని నాకు అప్పగించి నాకు రక్షణ కల్పించాల్సిందిగా చిటికెన ముసలయ్య అధికారులను కోరుచున్నారు.

## హిందీలో వండర్స్ క్రియేట్ చేస్తున్న పుష్ప -2




మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబరు 5న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయి సెన్సేషన్ రికార్డ్స్ క్రియేట్ చేస్తూ వెళుతోంది.పుష్ప పార్ట్ 1 కు కొనసాగింపుగా వచ్చిన ఈ సినిమా విడుదల నాటి నుండి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. మొదటి రోజు నుండే ఈ సినిమా రికార్డు బ్రేకింగ్ కలెక్షన్స్ వసులు చేసింది.కాగా ఈ సినిమా తెలుగు రాష్ట్రాలను మించి హిందీలో కలెక్షన్స్ రాబడుతోంది. మొదటి రోజు రూ. 72 కోట్లు కలెక్షన్స్ రాబట్టి ఆల్ టైమ్ రికార్డు స్టార్ట్ అందుకుంది. ఇక అదే జోష్ లో కొనసాగుతు రెండవ వారంలో అడుగుపెట్టింది పుష్ప -2. ఇక సెకండ్ వీకెండ్ ఆదివారం నాడు నార్త్ లో మెజారిటీ స్టేట్స్ లో హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టింది. ఇక హిందీలో ఇప్పటివరకు రాబట్టిన కలెక్షన్స్ చూసుకుంటే 11 రోజులకుగాను రూ. 561.50 కోట్ల గ్రాస్ రాబట్టి హయ్యెస్ట్ గ్రాసింగ్ హిందీ డబ్బింగ్ ఫిల్మ్ ఆఫ్ ఆల్ టైమ్ గా నిలిచింది.దాంతో పాటు రెండవ వారంలో హిందీ లో హయ్యెస్ట్ గ్రాసింగ్ ఫిల్మ్ గా కూడా రికార్డు క్రియేట్ చేసింది. అలాగే రెండవ వారంలో రూ. 100 కోట్లు రాబట్టిన మొట్ట మొదటి సినిమాగా ఆల్ టైమ్ రికార్డు క్రియేట్ చేసాడు పుష్ప రాజ్. ఇకవరల్డ్ వైడ్ గా చూసుకుంటే ఇప్పటికే రూ. 1292 కోట్ల కు పైగా రాబడు దూసుకెళుతోంది పుష్ప.